పిల్లర్లకే పరిమితం

దర్శనమిస్తున్న కమ్యూనిటీ హాల్ బోర్డు

రజకుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మోక్షమెప్పుడో?

పోచమ్మమైదాన్, జనవరి 17: వరంగల్ దేశాయిపేటలో రజకుల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితమైంది. శాతవాహన రజక కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరున చాకలి ఐలమ్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఫిల్లర్ల వద్దే ఆగిపోయింది. ఈ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిర్మాణ ప్రాంతమంతా చెట్లూ చేమలతో నిండిపోయింది. ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న రజకులకు నిరాశే మిగిలింది. అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శాతవాహన రజక సంఘం పేరున రజకుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు 2014 జనవరి 26న భూమిపూజ చేశారు. ఇది కాస్త ఫిల్లర్ల వరకు నిర్మాణ పనులు చేపట్టి వదిలేశారు. ఈ నేపథ్యంలో 2015లో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి కొండా సురేఖ ఈ ప్రాంతాన్ని పరిశీలించి, భవన నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అయినా నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఈ ప్రాంతం ముళ్లచెట్లకు నిలయంగా మారింది. గత ఎన్నికల సమయంలో భవన నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇటీవల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులతో రిప్యూ మీటింగ్ నిర్వహించిన క్రమంలో నిలిచిపోయిన కుల సంఘాల భవనాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. వరంగల్ తూర్పులోని కట్టడాలను కూడా పూర్తి చేయించాలని మంత్రి కొండా సురేఖను స్థానికులు కోరుతున్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

నిందితుల అరెస్ట్ చూపుతునన ఎక్సైజ్ పోలీసులు

వర్ధన్నపేట, జనవరి 17: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధి రాయపర్తి, వర్ధన్నపేట మండలాల్లోని మైలారం, పానిషతండా తోపాటు వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీతండా, నీలగిరిస్వామితండాలో జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా సారా తయారీకి ఉపయోగించే 160 కిలోల చక్కెర, 22 లీటర్ల సారాతోపాటు రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, సుమారు 1200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అంతేకాకుండా తండాకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ స్వరూప, జిల్లా అధికారి రమేశ్‌చందర్, ఎస్సై గంగాధర్, శ్రీధర్, రమేశ్‌బాబు, అనిల్‌కుమార్, ఇర్ఫాన్, పరశురాం, జగదీశ్, సంతోష్, రాజమౌళి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. 1 issue the following notice to general public. My client intends to grant to loan to title Bontha Anil. S/o: Komuraiah, Age: 34 years. Occ: Agriculture, R/o: H.No. 1-198. Jaganathapoor, Jeelgula village Elkathurthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the residential house with open place property bearing GP H.No. 2-36, to an extent of 526.50 Square yards its equivalent to an extent of 440.21 Square meters, RCC plinth area 703.63 Square feet's, within the boundaries
East: GP Road, West): House of Kasthuri saraiah
North: House of Shivarathri Buchaiah
South: House of Kasthuri komuraiah
Is situated at Jaganathapoor, Jeelgula village Elkathurthy mandal of Hanamakonda dist
Date: 17-01-2025

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
20-123/1, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

చికిత్స పొందుతూ మహిళ మృతి

గీసుగొండ, జనవరి 17: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని నందనాయక్‌తండాలో జరిగింది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. బాదావత్ రమణి(59) కొంత కాలంగా మద్యానికి బానిసైంది. మద్యం కోసం శుక్రవారం ఉదయం కుమారుడు స్వామిని డబ్బులు అడిగింది. అతడు డబ్బులు లేవని చెప్పి వ్యవసాయ పనులకు వెళ్లాడు. మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగింది. స్థానికులు ఆమెను ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందింది. స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

CHANGE OF NAME

★I, BOINAPALLY DEVENDAR RAO, S/o. Boinapally Linga Rao, Resident of H.No. 1-23, Gopalpur (V), Yelkathurthy (M), Hanumakonda Dist.-505 476. Change My Name BOINAPELLY DEVENDER RAO to BOINAPALLY DEVENDAR RAO for all purposes.
NT-337378

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

- బాధితులకు అండగా నిలవాలి
- పేదల ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి
- జాతీయ ఎస్సీ కమిషనర్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డేపల్లి రాంచందర్

ఖిలావరంగల్, జనవరి 17: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా ఆయనను కలెక్టర్ సత్యశారద, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి స్వాగతించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ రంగంలో ఎస్సీలకు అందజేస్తున్న సదుపాయాలపై జీడబ్ల్యూంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ ప్రతి అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శిస్తూ చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టళ్లలో విద్యార్థుల కోసం గ్లీజర్లు, సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసినందుకు కలెక్టర్‌ను ఆయన అభినందించారు. ప్రతి శాఖలో సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. నిరుపేదల ఆర్థికాభివృద్ధి కోసం బ్యాంకర్లు రుణాలు అందించాలని కోరారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్‌బుక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం చేయడంతోపాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ భూ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చెప్పారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు వివరరించారు. అనంతరం ఎస్సీల నుంచి ఎస్సీ వడ్డేపల్లి రాంచందర్ వినతులు స్వీకరించారు. సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకుడు సునీల్‌కుమార్‌బాబు, రీసర్చ్ అధికారి డి.వరప్రసాద్, డీఆర్వో విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఏసీపీలు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్టీవోలు పాల్గొన్నారు.

నగరంలో పట్టపగలే చైన్ స్నాచింగ్

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

గిర్మాజీపేట, జనవరి 17: పట్టపగలే ఓ మహిళ మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తి పుస్తెలతాడును అపహరించుకొని వెళ్లిన ఘటన వరంగల్ నగరంలో శుక్రవారం జరిగింది. ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో జేపీఎన్ రోడ్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న సూర్యదేవర లక్ష్మి(45) డ్వాక్రా గ్రూపులో డబ్బులు కట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి నడుచుకుంటూ వస్తున్నది. బైక్‌పై గుర్తుతెలియని వ్యక్తి ఆమెను అనుసరిస్తూ రాములవారి వీధిలోకి రాగానే మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని వెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ షుకూర్ తెలిపారు. కాగా, చైన్‌స్నాచింగ్‌లు ఈ మధ్య కాలంలో నగరంలో తగ్గాయని అనుకునేలోపే శుక్రవారం జరిగిన చైన్‌స్నాచింగ్ వరంగల్ వాసుల్లో కలకలం రేపుతోంది.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వేం నరేందర్‌రెడ్డి

క్యాలెండర్ల ఆవిష్కరణ

కరీమాబాద్, జనవరి 17: సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యాసబోయిన సాంబయ్య, సలహాదారుడు కొమ్మినేని భూపాల్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటరాజ్యం, ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడు సుధాకర్, పలు జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సంపేట, జనవరి 17: నర్సంపేట డివిజన్‌లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని డీఈ తిరుపతి తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు లక్నేపల్లి 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నట్లు పేర్కొనారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పీఏసీఎస్‌లో విచారణకు నోటీసులు

చెన్నారావుపేట, జవనరి 17: చెన్నారావుపేట పీఏసీఎస్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు పీఏసీఎస్ 51 సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు డీఎల్‌సీవో వెంకటేశ్వర్లు తెలిపారు. డీసీవో ఆదేశాల మేరకు సహకార సంఘంలో పలు రకాల అంశాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నివేదికను డీసీవోకు అందించనున్నట్లు పేర్కొన్నారు.

కొబ్బరికాయల విక్రయాలకు వేలం

గీసుగొండ, జనవరి 17: మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతరలో కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు పోగు చేసుకునేందుకు, పుట్నాలు, పేలాల విక్రయాలకు ఈవో నాగేశ్వర్‌రావు సమక్షంలో ఈ నెల 21న ఆలయ ప్రాంగణంలో సీల్డ్ కవర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలయ కార్యాలయం నుంచి టెండర్ ఫాం తీసుకోవాలని సూచించారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కాశీబుగ్గ, జనవరి 17: జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగపూరి సారయ్య కోరారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం వచ్చిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, అడిషనల్ డైరెక్టర్ రవికుమార్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై వారికి వినతిపత్రం అందజేశారు. ఏపీలోని మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగులకు గుంటూరు ప్రధాన కార్యాలయం నుంచి ఒకే చెక్కుపై 2650 మంది పెన్షనర్లకు పింఛన్ అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా 1650 మంది పెన్షనర్లకు ఒకే చెక్కు ద్వారా 1న పింఛన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, వీరన్న, పాల జగన్మోహన్, సజ్జాద్ అలీ, రామచంద్రం, బియాబాని, సాంబరెడ్డి, దక్షిణమూర్తి, మారయ్య, సారంగపాణి, వీరన్న, కొమురయ్య, స్వర్ణలత, జయమ్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

235 మందికి వైద్య పరీక్షలు

సంగెం, జనవరి 17: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడికేర్ దవాఖాన ఆధ్వర్యంలో గ్రామంలోని 235 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ. 72 వేల విలువైన మందులను అవసరమైన వారికి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలు ఆరు నెలలకోసారి విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, సంగెం సొసైటీ చైర్మన్ కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు గను శారద సంపత్, మాదినేని రాంరెడ్డి, వివికానంద యూత్ అధ్యక్షుడు అఖిల్‌యాదవ్, చిన్నపాక రాములు, రాకేశ్, కార్యదర్శి శ్రావణి, డాక్టర్లు వంశీ, రాము, సాయితేజ, మేఘన, పుష్పనీల, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలి

కాశీబుగ్గ, జనవరి 17: ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శోభన్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎనుమాములలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్రైవర్లకు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుంగా చూసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్, లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల భూపాల్, లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

అన్నారం దర్గా ఉర్సులో ఎర్రబెల్లి ప్రార్థనలు

ప్రార్థనల్లో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, జనవరి 17: ప్రసిద్ధ అన్నారం షరీఫ్ దర్గా ఉత్సవాల్లో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాకూబ్ షావళి బాబా దర్గా సంప్రదాయం ప్రకారం ముజావర్లు ఎర్రబెల్లికి స్వాగతం పలికారు. అనంతరం బాబాకు పాతియా సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహులు భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి దీపారాధన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఎర్రబెలల్లి వెంట పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు మాడ్గుల రాజు, షబ్బీర్ అలీ, నాయకులు జడల కృష్ణ, నర్సింగం పాల్గొన్నారు. అలాగే, దర్గాను తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లాహుస్సేన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, దేవేందర్ రావు దర్శించుకున్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటా

రాయపర్తి: బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్ సారథ్యంలో పర్యటించారు. కొండూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కర్ర రాంరెడ్డి సతీమణి అమృతమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, అమృతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా వెంకటేశ్వరపల్లికి చెందిన గూబ వెంకటేశ్, గద్దల సోమక్క, పెర్కవేడుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ బొమ్మెర వెంకటనారాయణగౌడ్ కుటుంబాలను పరామర్శించారు. ఎర్రబెల్లి వెంట మండల నాయకులు ఆకుల సురేందర్‌రావు, బొమ్మెర వీరస్వామి, కుల్లా వెంకన్న, బండి రాజ బాబు, చిన్నాల రాజాబాబు, నిమ్మల రాజు, బాషబోయిన సుధాకర్ ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

ఐఏఎస్ అధికారి వినయ్ కృష్ణారెడ్డి

రాయపర్తి: అధికారులతో మాట్లాడుతున్న ఐఏఎస్ అధికారి వినయ్ కృష్ణారెడ్డి

రాయపర్తి, జనవరి 17: అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని ఐఏఎస్ అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. రాయపర్తి మండలంలో కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వే, మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంతో నిర్వాసితులుగా మారిన కుటుంబాలకు భరోసా కల్పించే కార్యక్రమాలను ఆర్‌అండ్‌ఆర్ అండ్ ఎల్ఏ, ఐ, సీఏడీ డిపార్ట్‌మెంట్ అబ్జర్వర్ ఫర్ ఈర్ట్‌వైల్ జిల్లా ఐఏఎస్ అధికారి టీ వినయ్‌కృష్ణారెడ్డి మండలస్థాయి అధికార యంత్రాంగంతో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, డీటీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో కూచన ప్రకాశ్, ఏపీవో దొణికెల కుమార్‌గౌడ్, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, మండల సర్వేయర్ వీరస్వామితో కూడిన ప్రత్యేక బృందంతో ఆయన ముచ్చటించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులకు అన్యాయం జరగొద్దన్నారు.

పారదర్శకత పాటించాలి

దుగ్గొండి/సంగెం/చెన్నారావుపేట: సర్వే అధికారులు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి సూచించారు. మండలంలోని గుడిమహేశ్వరంలో సర్వేను ఆయన పరశీలించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే, సంగెం మండలంలో తహసీల్దార్ రాజ్‌కుమార్ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి కుటుంబాలు, వ్యవసాయానికి యోగ్యమైన భూములను ఆయన పరిశీలించారు. చెన్నారావుపేట మండలకేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు డీఆర్డీవో కౌసల్యాదేవి సూచనలు చేశారు. లబ్ధిదారులకు సంబంధించి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో అరుణ, ఈసీ కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ ఫీజు టార్గెట్లు పూర్తి చేయాలి

- నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు
- మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి

కార్యదర్శులతో సమీక్షిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి

కాశీబుగ్గ, జనవరి17: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన మార్కెట్ ఫీజు టార్గెట్లు సకాలంలో పూర్తి చేయాలని మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ఆదేశించారు. శుక్రవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 18 వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం కంటే మార్కెట్ ఆదాయం చాలా తక్కువ వచ్చిందని, అధికారులు నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిసింది. ఇప్పటి నుంచే ప్రణాళికా ప్రకారం పెండింగ్ లో ఉన్న మార్కెట్ ఫీజును వసూలు చేయాలని సూచించారు. అవసరమైతే సిబ్బందిని టీంలుగా విభజించి టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. అలాగే మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు వెంట వెంటనే కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అసైన్‌మెంట్లు, లైసెన్స్, పర్చేజ్ అండ్ రిటన్స్ క్లియర్ చేయాలని అన్నారు. 10వ తేదీ లోపు మార్కెట్ ఫీజు బకాయిలు లేకుండా వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ రవికుమార్, జేడీఎం శ్రీనివాస్, డీడీఎం పద్మావతి, డీఎంవో కలకోట సురేఖ, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు డీఎంవోలు గుడిపూడి అనురాధ, వెంకటేశ్వర్లు, డీ నరేంద్ర, కనకశేఖర్ పాల్గొన్నారు.

గోప్యంగా డైరెక్టర్ రాక

మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయితో కార్యదర్శుల సమావేశం నిర్వహణ గోప్యంగా ఉంచారని పలువురు ఆరోపిస్తున్నారు. డైరెక్టర్ వచ్చే విషయం తమకు తెలిస్తే అధికారుల లోపాలు బయటపడతాయని సమాచారం ఇవ్వలేదంటున్నారు. డైరెక్టర్‌ను కలిసి తమ సమస్యలు పరిష్కరించుకునే వారిమని రైతులు, దడువాయిలు, గుమస్తాలు, వ్యాపారులు తెలిపారు. అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, జనవరి 17: వచ్చే విద్యా సంవత్సరానికి మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 5 నుంచి 8వ తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో అడ్మిషన్ పొందేందుకు జిల్లాలోని అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి టీ రమేశ్‌బాబు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు http://tmreis.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఎండబ్ల్యూవో కోరారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నరేందర్

బాధితులకు నన్నపునేని పరామర్శ

గిర్మాజీపేట, జనవరి 17: దుర్గేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ నీలారపు రంజిత్ తండ్రి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గిర్మాజీపేటలోని రంజిత్ ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, ఖిలావరంగల్ పడమరకోటకు చెందిన తాండ్ర మార్థమ్మ మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను నరేందర్ పరామర్శించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, 26వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌చారి, గూడూరు శ్రీనివాస్, సోమా రాము, రాకేశ్, మధు, సాగర్ పాల్గొన్నారు.

ర్యాలీకి మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు ఆహ్వానం

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లక్ష డప్పులు, వేల గొంతులు' భారీ సాంస్కృతిక ప్రదర్శనకు మద్దతుగా ఈ నెల 20న హనుమకొండలో సకల జనుల సంఘీభావ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి